

చిత్తూరులో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న రైతు సంఘాల నాయకులు

# 'రైతుల సమస్యలు పరిష్కరించాలి'

చిత్తూరు, డిసెంబర్ 10: సమస్యలు పరిష్కారానికి రైతులంతా ఏకం కావాలని శుక్రవారం చిత్తూరులోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన సమావేశంలో రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రధానంగా సహకార చెక్కర ఫ్యాక్టరీలకు చెరకు సరఫరాచేసే రైతులకు టన్నుకు మద్దతు ధర రూ.2,500తో పాటు రవాణా రాయితీ ఇవ్వాలని తీర్మానించారు. దీంతోపాటు పాల ధర లీటరుకు 20 రూపాయలు రైతులకు అందించాలని వారు పేర్కొన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర ప్రభుత్వం ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు సమస్యలపై రైతులే పోరాటాలు సాగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రైతులకు పావలా వడ్డీకే రుణాలు అని చెప్పిన ప్రభుత్వం అమలుచేయడంలేదన్నారు. దీంతో పాటు పలు సమస్యలు పరిష్కారం కోసం రైతులు ఉద్యమాలు చేపట్టాలని జిల్లారైతు సంఘాల సమాఖ్య నాయకులు పిలుపునిచ్చారు.

### పశుగ్రాసం పెంపకానికి

# ప్రాధాన్యమివ్వాలి

### అఖిలభారత రైతు సమాఖ్య ప్రధాన కార్యదర్శి చెంగల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చెంగల్‌రెడ్డి

చిత్తూరు, డిసెంబర్ 10 (ఆన్‌లైన్): జిల్లాలోని పాడి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం పశుగ్రాస పెంపకానికి ప్రాధాన్యమివ్వాలని అఖిల భారత రైతు సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి.చెంగల్‌రెడ్డి కోరారు. స్థానిక రైతు సంఘాల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని రైతులు ప్రధానంగా పాడిపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వీరి అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న వేసవిలో పశుగ్రాసం కొరత తీర్చే చర్యలో భాగంగా ఆస్ట్రేలియన్ స్టాల్ అనే గడ్డి విత్తనాలను జిల్లాకు తెప్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విత్తనాలతో ఎకరాకు 100 నుంచి 150 టన్నుల పశుగ్రాసం దిగుబడి అవుతుందన్నారు. అదేవిధంగా పాతరగడ్డి తయారీపైనా రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ రమణారావు మాట్లాడుతూ పశుగ్రాసం పెంపుకోసం తమ బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే పశుగ్రాసం పెంపక పనులకు ఉపాధి హామీని వర్తింపజేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ ఏడీ ప్రసాద్, జిల్లా రైతు సంఘం సమాఖ్య నేతలు విజయచంద్రనాయుడు, జయచంద్ర చౌదరి, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### పాడి,పండ్ల పరిశ్రమల

# ఆధునికీకరణే లక్ష్యం

చిత్తూరు(గిరింపేట), న్యూస్‌లైన్: పాడి,పండ్ల పరిశ్రమలను ఆధునీకరించడమే తమ లక్ష్యమని రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పెద్దిరెడ్డి చెంగల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిత్తూరు రైతు సంఘాల సమాఖ్య కార్యాలయ సమావేశ హాలులో పాడి,పండ్ల పరిశ్రమల యజమానులు, రైతులు, సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాడిపరిశ్రమలో దేశస్థాయిలోనే పేరు మోసిందన్నారు. పండ్ల పరిశ్రమ జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. 90శాతం మంది రైతులు పాడి, పండ్ల పరిశ్రమల మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అయితే యంత్రాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో లేదన్నారు. ఈ రెండు పరిశ్రమలను ఆధునీకరిస్తే రైతులకు మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయన్నారు. సమాఖ్య ద్వారా పాడి, పండ్ల పరిశ్రమలను అనుసంధానం చేసి ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నామన్నారు. మామిడి తోటల్లో పాడి ఆవులకు కావాల్సిన గడ్డి పెంచడం ప్రయోగాత్మకంగా చేస్తున్నామన్నారు. అలాగే పాతర గడ్డి తయారీ యూనిట్లు, ఆస్ట్రేలియా గడ్డి రకాలు ప్రవేశ పెట్టడం, యాంత్రీకరణ చేస్తున్నామన్నారు. గడ్డిని వ్యాపార పరంగా పెంచే పెద్ద యూనిట్లను ప్రోత్సహిస్తున్నామన్నారు. 100 నుంచి 200 పాడిఆవులు పెంచే డెయిరీల ఏర్పాటుకు సమాఖ్య అన్ని సహాయ సహకారాలు అందించి మార్గదర్శకత్వం వహిస్తుందన్నారు. పండ్ల ఉత్పత్తులను, పల్పును విదేశాలకు ఎగుమతికి చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. నాణ్యమైన పండ్ల ఉత్పత్తికి, పల్పు తయారీకి యూరోపియన్ టెక్నాలజీని తీసుకొస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రమణరావు, జిల్లా ఉద్యానవన శాఖ ఏడీ ప్రసాద్, సమాఖ్య అధ్యక్షుడు జయచంద్రచౌదరి, సమాఖ్య సమన్వయ కర్త విజయచంద్రనాయుడు,

PDF compression, OCR, web optimization using a watermarked evaluation copy of CVISION PDFCompressor